# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 11-09-2024 సంపుటి : 06 సంచిక : 354 పేజీలు : 8 వెల : రూ 3-00





## బండరాయి పడి కార్మికుడి మృతి

విజయవాడ,సెప్టెంబర్10 విజయవాడ, పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగివడుతున్నాయి. నాలుగురోజుల క్రితం కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందిన ఘటనను మరవకముందే తాజాగా మంగళవారం మధ్యాహ్నం మరో ఘటన జరిగింది. విజయవాడ మాచవరం వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లను నలుగురు కార్మికులు తొలగిస్తుండగా ఒక్కసారిగా కొండచరియపై ఉన్న బండరాయి కార్మికులపై పడింది. ఈ ఘటనలో బండరాయి కింద ఒకరు దుర్మరణం చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయలయ్యాయి.

# పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేయండి

### ప్రజల ఇబ్బందులను గుర్తించి పనిచేయండి
### ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో బాబు భేటీ








విజయవాడ,సెప్టెంబర్10 :ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు ఏకధాటిగా కురవడంతో విజయవాడలోని బుడమేరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుడమేరు ఉధృతికి లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. పలువురి ఇళ్లల్లోని వస్తువులు నీటికి కొట్టుకుపోగా.. మరికొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా పాడయ్యాయి. దీంతో బాధితులు లబోదిబో మంటున్నారు. బాధితుల సమస్యలను అధికారులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడను వరదలు ముంచెత్తాయని.. దీంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వాటి రిపేర్లు చేసే అంశంపై కంపెనీల ప్రతినిధులు బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరదలతో ప్రజల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి పాడైపోయాయని చెప్పారు. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితుల ఎలక్ట్రానిక్ వస్తువులు రిపేర్ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్‌లో అందించాలని విన్నవించారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఇప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులు స్పందించే తీరే కస్టమర్లలో ఆ కంపెనీ బ్రాండ్ నిలబడేలా చేస్తుందని అన్నారు. కంపెనీల వారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు విన్నవించారు. వారం రోజులు టా÷-గ్గ÷ట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు బాధితులకు హామీ ఇచ్చారు.


# వరద ముంపుపై ఎన్యుమరేషన్ పూర్తి చేయండి

### పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలి
### సహాయక చర్యలపై చంద్రబాబు సమీక్ష



అమరావతి,సెప్టెంబర్10(ఆర్ఎన్ఎ): వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు అందుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి.. భారీ వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ బుధవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు సాయంత్రానికి విజయవాడ నగరంలో సాధారణ స్థితి నెలకొంటుందని, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. నిత్యావసర సరకుల పంపిణీ సాఫీగా జరుగుతోందని, నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర తుపాన్లు అధికంగా సంభవించే ప్రాంతమని, వాటిని ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాలను ముందుగానే అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం తప్పిందని ఆయా జిల్లాల అధికారులు సీఎంకు వివరించారు. తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, అల్లూరి సీతామారామరాజు, కాకినాడలో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## క్లీనర్, గ్రీనర్ మొబిలిటీపై ఫోకస్ : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్10, స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టిసారించాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత ఆటోమొబైల్ మ్యాన్యుఫ్యాక్చర్ సొసైటీ (గాఎంఓ) 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు.క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్ రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

## ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమే

### పడవలతో ప్రకాశం గేట్లను పడగొట్టే కుట్ర
### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి,సెప్టెంబర్10: ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలతో ఢీకొట్టిన ఘటన వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశీల రఘురాంల కుట్రేనని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత ఐదేళ్ల జగన్ పాలన అంతా అరాచకమని మండిపడ్డారు. కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ జగన్ పాలన సాగించారని విమర్శించారు. జగన్ పాలన అంతా నేరపూరితమేనన్నారు. జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజీను కుట్రతో ధ్వంసం చేయాలనుకున్నారని, ఇది దేశ ద్రోహం నేరంతో సమానమని మండిపడ్డారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలని కుట్ర పన్ని పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టేలా వ్యూహం పన్నారని ధ్వజమెత్తారు. ఆ పడవలు సరిగ్గా బ్యారేజీని ఢీకొని ఉంటే గ్రామాలన్నీ మునిగిపోయి ప్రజలు ధన, ప్రాణాలు కోల్పోయే వారన్నారు. పోలీసుల రిమాండ్ రిపోర్టులో ఇది కుట్ర అని.. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నా వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు.

## పల్నాడులో దాడులపై స్పందించరా

### హోంమంత్రి అనితపై నాగార్జున ఆగ్రహం

అమరావతి,సెప్టెంబర్10 : పల్నాడు జిల్లాల్లో అధికార కూటమి ప్రభుత్వం ఇష్టానురీతిన వ్యవహరిస్తున్నారని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. వైసీపీ నాయకులను భయపెట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం పల్నాడు జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుపై టీడీపీ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పల్నాడులో జరుగుతున్న దాడులపై హోం మంత్రి అనిత ఎందుకు స్పందించడం లేదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల సమక్షంలోనే దాడులు, విధ్వంసాలు చేయడం దారుణమని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు కర్రలు, రాళు తీసుకుని రోడ్లపైకి వస్తుంటే వారిని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. దాడులకు పాల్పడుతున్న అధికార పక్ష నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదు.. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి మేరుగు నాగార్జున హెచ్చరించారు . ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసి విధ్వంసాలు చేసి భయపెట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు. పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుపై టీడీపీ నేతలు మంగళవారం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై మేరుగు నాగార్జున స్పందించారు. ఈ క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..'నంబూరు శంకర్రావుపై దాడి చేయడం హేయమైన చర్య. పల్నాడులో జరుగుతున్న దాడులపై హోంమంత్రి అనిత సమాధానం చెప్పాలి. హోం మంత్రి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

# జగన్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

### రాష్ట్రాన్ని దెబ్బతీసే కుట్ర చేశారు
### హోంమంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం,సెప్టెంబర్10(ఆర్ఎన్ఎ): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత పదిరోజులుగా భారీ వర్షాలు, వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా సహాయం అందిస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో హోంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...జగన్ రెండుసార్లు బయటికి వచ్చి తమ ప్రభుత్వంపై బురదజల్లి వెళ్లిపోయారని ఆరోపణలు చేశారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టూ ముడుతుంటే, దానిని కూడావిధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నాలు చేశారని విమర్శలు చేశారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ పిల్లర్లను ఢీ కొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు పోయేవని హోం మంత్రి వంగలపూడి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దండ రాయపురంలో ఉన్న బోట్లు అక్కడికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈరోజు వరకు బోట్లు పోయాయని ఎవరు ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేష్, తలసీల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. క్రిమినల్ మైండ్ ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఆలోచించరనడానికి ఇదొక ఉదాహరణ అని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసిన అవి సాధ్యం కావని అన్నారు. విపత్కర సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూడటం దారుణమని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ.. జగన్‌కు ఇంకా బుద్ధి రావడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశద్రోహం కేసు జగన్ మోహన్ రెడ్డిపై పెట్టాలని అన్నారు.

## ప్రయాణికులముందే తన్నుకున్న ఆర్టీసీ డ్రైవర్లు.. ఇద్దరిపై చర్యలకు సిఫారుసు



అమరావతి : ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చవలిసిన ఆర్టీసీ డ్రైవర్లు ఒకరినొకరు తన్నుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 6న విజయవాడజవహర్‌లాల్ నెహ్రూ బస్టాండ్‌లో ప్లాట్‌ఫాంపై బస్ నిలిపే విషయంలో జమ్మల మడుగు డిపో డ్రైవర్‌పై కల్యాణదుర్గం డిపో డ్రైవర్ దాడి చేశాడు. అసభ్యపదజాలంతో బస్ ఎక్కి ప్రయాణికుల ముందే కాలుతో తన్నాడు. దీంతో ఆయన కూడా దాడికి పాల్పడడం ఒకరినొకరు బాహాబాహికి దిగారు. ప్రయాణికులు కొందరు ఇద్దరికి సర్దిచెప్పారు.అనంతరం ఆర్టీసీ అధికారుల దృష్టికి రావడంతో ఇద్దరు డ్రైవర్లను విచారించి వారిపై చర్యలకు సిఫారసు చేశారు. ప్లాట్‌ఫాంపై బస్సుల నిలుపుదలపై డ్రైవర్లు ఘర్షణలకు దిగటం పరిపాటంగా మారింది. బస్సు నడిచే సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే ప్రయాణికులను భద్రత కరవు అవుతుందని ప్రయాణికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సచివాలయ ఉద్యోగులకూ తప్పని రెడ్‌బుక్ వేధింపులు..

### నారా లోకేశ్‌పై వైసీపీ తీవ్ర మండిపాటు



అమరావతి : రెడ్‌బుక్ వేధింపులు సచివాలయ ఉద్యోగులనూ వదలడం లేదని వైసీపీ ఆరోపించింది. గత 10 రోజులుగా సచివాలయం, హెచ్‌వోడీ ఉద్యోగులు నారా లోకేశ్ రెడ్ బుక్ వేధింపులు ఎదుర్కొంటున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే పలువురు మిడిల్ లెవల్ అధికారులను కూటమి ప్రభుత్వం జీఏడీకి బదిలీ చేసిందని పేర్కొంది. కులం, మతం ఆధారంగా ఏంఎల్‌వోలను జీఏడీకి బదిలీ చేశారని చెప్పింది. ఈ మేరకు ఆరుగురు ఏంఎల్‌వోలను జీఏడీకి రిపోర్టు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని వివరించింది.నారా లోకేశ్ రెడ్ బుక్ వేధింపుల పట్ల ఏపీ సచివాలయ ఉద్యోగులు మండిపడ్డారు. ఎన్నడూ లేని దుష్ట సంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తెరపైకి తెచ్చారని విమర్శించారు. సమాచార శాఖలోనూ ఇద్దరు అధికారులను అదే తరహాలో బదిలీ చేశారని ఆరోపించారు. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా సెక్రటరీకి అటాచ్ చేస్తూ ఆదేశాలిచ్చారని మండిపడ్డారు.

# సంపాదకీయం

బుధవారం 11-09-2024

## సైబర్ నేరాలకు రోజుకు 14 కోట్లు మాయం..?

దేశంలో సైబర్ నేరాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఈ జీ మనీ కోసం కేటుగాళ్లు కాసుకొని కూర్చుంటున్నారు. ప్రతి ప్లాన్ కు వాళ్లదగ్గర వేరే ప్లాన్ రెడీగా ఉంది. సైబర్ నేరాలతో మనం ఎప్పుడు జాగ్రత్త గానే ఉండాలి. ఎవరో తెలీకుండా పిన్ నెంబర్స్ కాని డీటైల్స్ కాని ఇవ్వకూడదు. సైబర్ మోసాల ద్వారా నేరగాళ్లు రోజుకు సుమారు 14 కోట్ల రూపాయలను అమాయకుల నుంచి కొల్లగొడుతున్నారు. అంటే ఏడాదికి సుమారు రూ.5వేల కోట్లను వివిధ పద్ధతుల్లో దోచుకుంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు నాలుగు నెలల్లో రూ.1,770 కోట్లను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. గడిచిన ఐదేండ్లలో, ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికి సుమారు 40 లక్షల సైబర్ నేరాలు నమోదయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు రూ. 8.6 కోట్లు మోసపోయిన సంఘటన మరువక ముందే హైదరాబాద్‌లో మరో భారీ మోసం బయటపడింది. సైబర్ నేరస్థులు ఓ వృద్ధుడి నుంచి ఏకం గా రూ.13.26 కోట్లను కొల్లగొట్టారు. ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ చిట్కాల పేరిట వచ్చిన మెసేజ్ నమ్మి పెట్టుబడి పెట్టి చివరకు మోసపోయాడు. షేర్లలో పెట్టుబడికి మొదట లాభాలు చూపించిన మోసగాళ్లు. వాటిని ఉపసంహరించుకోడానికి అవకాశం కల్పించారు. బాధితుడు సైబర్ నేరస్థులను పూర్తిగా నమ్మి ఏకంగా రూ.13.26 కోట్లను బదిలీ చేశాడు. ఆ తరువాత ఈ మోసాన్ని గ్రహించాడు. ఇదంతా కొంతమంది వ్యక్తుల కుమ్మక్కుతో ఒక నెట్‌వర్క్‌లా జరిగింది. యూపీఐ మోసాలతో ఇప్పటి వరకు రూ.4 కోట్లు కొల్లగొట్టిన రాజస్థాన్ సైబర్ కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక వీళ్లంతా హైదరాబాద్ లో ముఠాగా ఏర్పడి బజాజ్ ఎలక్ట్రానిక్స్‌ను టార్గెట్ గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు తాజాగా సైబరాబాద్ డీసీపీ నరసింహ తెలిపారు. ఇకపోతే ఈ ముఠాలో మొత్తం 13 మంది నిందితులు ఉన్నారని, పైగా ఒక్కొక్కరి దగ్గర రూ.1.72 లక్షల నగదు, 50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మొదట ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసేందుకు నగరంలో పలు షోరూంలోకి వెళ్తున్నారు. ఇక అక్కడ విలువైన వస్తువులు కొనుగోలు చేశాక, యూపీఐ ద్వారా అమౌంట్ పే చేయడానికి బజాజ్ షోరూమ్ లో క్యూఆర్ కోడ్ ను వాళ్ల గ్యాంగ్ లో చాలా మందికి పంపుతూ ఆ అమౌంట్ ను రిటర్న్ తీసుకుంటున్నారు . ఈ క్రమంలోనే.. ఎలక్ట్రానిక్ వస్తువులు డెలివరీ అయ్యాక.. పొరపాటున వేరే ఖాతాకు ఖాతాకు డబ్బు బదిలీ చేశామంటూ తెలివిగా బ్యాంకుకు ఆశ్రయిస్తున్నారు. అలా చార్జ్ బ్యాక్ ఆప్షన్ ద్వారా తిరిగి డబ్బు పొందుతూ మోసాలకు పాల్పడుతున్నారు. యూపీఐ నుంచి డబ్బు రిటర్న్ రాగానే ...కొన్న కొత్త వస్తువును అమ్మేసి డబ్బు చేసుకుంటున్నారు. ఇలా గత రెండు నెలలుగా ఈ ముఠా 1,125 యూపీఐ ట్రాన్స్‌యాక్షన్స్ చేశారన్నారు. అయితే ఎంత జాగ్రత్త గా ఉన్నా..ఇలాంటి టెక్నికల్ మోసాలను ఆపలేకపోతున్నామంటున్నారు అధికారులు. అసోంలో భారీ ఆర్థిక కుంభకోణం జరిగింది. దిబ్రూఘర్‌కు చెందిన ఇద్దరు స్నేహితులు జల్సాలకు బానిసై ఈజీగా డబ్బు సంపాదించుకోడానికి అడ్డుదారులు తొక్కారు. ట్రేడింగ్ స్కాం చేయాలని పథకం పన్నారు. 60 రోజుల్లోగా తమ పెట్టుబడులపై 30శాతం రాబడికి హామీ ఇస్తూ పెట్టుబడిదారులను ప్రలోభపెట్టారు. అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లోని ప్రజల నుంచి రూ. 2,200 కోట్లు కాజేశారు. ఈ డబ్బుతో ఫార్మాస్యూటికల్స్, ప్రొడక్షన్, కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో ఒకరు పెట్టుబడి పెట్టగా, మరొకరు అస్సామీ సినిమాల్లో పెట్టుబడి పెట్టి విలాసవంతమైన జీవితాలను గడిపారుచివరకు పోలీస్‌లకు చిక్కారు. ఇలాంటి సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట బయటపడుతున్నాయి. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ మొబైల్ ఫోన్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియాను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇంటర్నెట్‌లో ముఖ్యమంత్రులు, మంత్రు లు, ప్రముఖుల పేర్లతో నకిలీ ఖాతాలు సృష్టించి డబ్బులు గుంజుతున్నారు. చాలావరకు ఈ నేరాలు సామాజిక మాధ్యమాల ద్వారానే జరుగుతుంటాయి. సోషల్ మీడియాలో ఏర్పడిన పరిచయాలు, కొన్ని ప్రకటనల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చన్న దురాశే ఈ నేరాలకు దారి తీస్తోంది. సాధారణంగా మనకు తెలియని విషయం ఏదైనా ఉందంటే దానిపై ఆసక్తితో తెలిసిన వారి సూచనలు తీసుకుంటాం. ముఖ్యంగా పెట్టుబడి వంటి ఆర్థిక సంబంధిత విషయాలైతే కచ్చితంగా అనుభవం ఉన్న వారి సలహాలు తీసుకుంటాం. ఈ పరిస్థితినే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మనకు పెట్టుబడుల్లో సాయం చేస్తున్నట్టు నటించి మన సొమ్ము కాజేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఉచిత స్టాక్ చిట్కాలు, సలహాలపై ప్రకటనలు విడుదల చేసి పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంటారు. వివిధ క్లయింట్లు సంపాదించిన లాభాల తాలూకు నకిలీ స్క్రీన్ షాట్‌లను విడుదల చేసి నమ్మిస్తుంటారు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి ఆకర్షితులైతే ఆపరేటర్లు మొదట్లో డబ్బును మోసపూరిత వ్యక్తి తాలూకు బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఈ విధంగా నమ్మించి తమ ప్రీమియం, వీఐపీ ఛానెళ్లకు సభ్యత్వాన్ని పొందాలని ఒత్తిడి చేస్తారు. తద్వారా మరిన్ని ఎక్కువ లాభాలు వస్తాయని హామీ ఇస్తుంటారు. బాధితులు ఒకసారి ప్రలోభాలకు గురైన తరువాత వారి బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద మొత్తంలో నిధులను బదిలీ చేయాలని అడుగుతుంటారు. వెబ్‌సైట్‌లో ప్రదర్శించే నకిలీ లాభాలను ఉపసంహరించుకోడానికి పెట్టుబడిదారులు ప్రయత్నించినప్పుడు, ఉపసంహరణ ఎంపిక బ్లాక్ చేయడంతో వారు షాక్‌కు గురవుతారు. ఎంపికను అన్‌బ్లాక్ చేయడానికి స్కామ్‌స్టర్లు పన్నులు,పెనాల్టీలతో సహా వివిధ కారణాలను పేర్కొంటూ తదుపరి డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తారు. భారీగా మొత్తాన్ని సేకరించిన తరువాత స్కామ్‌స్టర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతుంటారు. సైబర్ నేరగాళు బెదిరింపులు కూడా చేస్తుంటారు. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మీ బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అయిందని, ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని, వాట్సాప్‌లో హెచ్చరికలు జారీ చేస్తుంటారు. ఆ నేరంతో తనకెలాంటి సంబంధం లేదని చెప్పినా వినకుండా అదే పనిగా బెదిరిస్తుంటారు. తాజాగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ పేరునే ఉపయోగించి తాను సిజెఐని అని క్యాబ్ కోసం తనకు రూ. 500 పంపాలని హెచ్చరిస్తూ మెసేజ్ కూడా వచ్చింది. ఈ విధంగా వివిధ రకాలుగా ఈ ఆన్‌లైన్ సైబర్ క్రైమ్ నేరాలు సాగుతున్నాయి. ఇలాంటి కేసులు పెరిగిపోతుండడంతో హైదరాబాద్‌లోని క్రైమ్స్ అండ్ సిట్ అధికారులు కొన్ని హెచ్చరికలను చేశారు. మార్కెట్ రెగ్యులేటరీ సెబీలో రిజిస్టర్ చేసినవి కాకుండా తెలియని అప్లికేషన్లలో స్టాక్ మార్కెట్ చేయవద్దు. అలాగే అవతలి వ్యక్తుల మాటలను నమ్మి వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు డబ్బును బదిలీ చేయరాదు. మోసగాళు అందించే సందేహాస్పదమైన రాబడిని నమ్మవద్దు.


# తీవ్రమవుతున్న వాడ్రా డిమాండ్

వరంగల్, సెప్టెంబర్ 10, (న్యూస్ పల్స్) ప్రకృతి మీద మనం దాడి చేస్తే, మన మీద తిరిగి దాడి చేస్తుంది. ఈమధ్య వచ్చిన వరదలే అందుకు నిదర్శనం. ఇష్టారీతిన ఆక్రమణలు జరిగితే వరద నీరు ఎలా ముంచెత్తుతుందో మనకు దర్శనం ఇచ్చింది. అయితే, చెరువులు, నాలాల ఆక్రమణపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా. ఖమ్మం, మహబూబాబాద్ వరదల తర్వాత తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా లాంటి సిస్టమ్ ప్రారంభించాలన్నారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను కూల్చివేయాలని, ఎంత ఒత్తిడి వచ్చినా ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు. మహబూబాబాద్‌లో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వరంగల్‌లో వైబ్రేషన్స్ తీసుకొచ్చాయి. హైదారాబాద్‌లో హైడ్రా లాగా వరంగల్‌లో వాడ్రా వస్తుంది, ఆక్రమణలు కూల్చివేసి నగరాన్ని ముంపు నుంచి కాపాడుతుందని నగర ప్రజలు, మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాకతీయులు అంటేనే ప్రణాళికాబద్ధమైన గొలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధి. వందల ఏళ్ల క్రితమే తాగు, సాగు నీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేలా వేలాది చెరువులను క్రమ పద్ధతిలో ఒకదానికొకటి అనుసంధానిస్తూ వరద ఎక్కడా నిలువకుండా నిర్మాణం చేశారు. వరంగల్ నగర అభివృద్ధి జరుగుతున్న కొద్దీ చెరువులు కబ్జా చేసి నాలాలు నామరూపాలు లేకుండా చేశారు కొందరు. వందల ఎకరాలు భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొందరు నేతలు కూడా తమ కోసమే వదిలేశారు అన్నట్టు చెరువులను చెరబట్టి, కుంటలనూ కబ్జా చేసి యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేశారు. కానీ, గ్రేటర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. మామూళ్ల మత్తో లేక అధికారానికి తలొగ్గో వారు చేసిన ఆ పాపమే, ఇప్పుడు మహా నగరానికి శాపంగా మారిందని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారుల వెన్నులో హైడ్రా వణుకు పుట్టిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను చెరబట్టిన ఆక్రమణదారులను గడగడలాడిస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా తరహాలో వరంగల్‌లో వాడ్రా కావాలని జీడబ్ల్యూఎంసీ (గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్) ప్రజలు కోరుకుంటున్నారు. హైడ్రా చర్యలు మొదలైన నాటి నుంచి వరంగల్ మహా నగరంలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. సోషల్ మీడియాలోనూ అదే చర్చ నడుస్తోంది. హైడ్రా తరహాలో వరంగల్ నగరంలోనూ అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు. ఏకంగా ఫోరం ఫర్ బెటర్ వరంగల్, చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేధావులు చర్చ వేదికలు ఏర్పాటు చేసి వాడ్రా కావాలని కోరుతున్నారు. హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేసి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ స్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటక్షన్ (హైడ్రా) కొరడా ఝులిపించినట్టే వరంగల్‌లోనూ వాడ్రా (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటక్షన్) యాక్షన్ కావాలని అడుగుతున్నారు. ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అనేక మంది హైడ్రా విషయంలో గుబులు చెందుతున్నారు. హైడ్రా బుల్డోజర్ల ధాటికి బహుళ అంతస్తులే నేల మట్టం అవుతున్నాయి. ఓరుగల్లులో అంతు లేని ఆక్రమణలు జరిగాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 86 చెరువులు, కుంటల శిఖం భూములు ఆక్రమణదారుల చేతుల్లో ఉన్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ నిబంధనలను తుంగలో తొక్కి రాజకీయ అండ, అధికారుల సహకారంతో బరి తెగించారు. ఈ దురాగాతం వరంగల్ మహానగరంలో పదేళ్లకుపైగా యథేచ్ఛగా కొనసాగుతోంది. అయినప్పటికీ పాలకులు, అధికారుల్లో చలనం లేదు. దీంతో కబ్జాదారుల ఆక్రమణకు అంతులేకుండా పోతోంది. అందుకే హైడ్రా తరహాలో వాడ్రా కావాలని ప్రజలు కోరుతున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో గ్లోబల్ జియో గ్రాఫికల్ ఇషన్ సిస్టమ్ (జీఐఎస్)తో 2015 సంవత్సరంలో 20 చెరువులు, కుంటలను గుర్తించారు. వీటికి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని బల్దియాకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కంటి తుడుపుగా బల్దియా అధికారులు, సిబ్బంది, చెరువులు, కుంటలను గుర్తించి బల్దియా వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. వందల సంఖ్యలో చెరువులు, కుంటలు మాయమైనట్లు వెల్లడించారు. ఈ ఆక్రమణలను నిలువరించాల్సిన గ్రేటర్ వరంగల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు వాస్తవ సర్వే ఆధారంగా ఆక్రమణల నిగ్గు తేల్చి చెరువులు, కుంటలను వారే రక్షించాలి. కానీ, తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బల్దియా అధికారులు ఇంటి నెంబర్లు, నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో కబ్జాదారులకు వరంగా మారి కాసుల వర్షం కురుస్తోంది.

## చికాగోలో స్వామి వివేకానందుడి చరిత్రాత్మక ప్రసంగానికి 131 ఏళ్లు

### -సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందు

1893లో చికాగో వేదికగా జరిగిన సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందుడు.. ఒక్క మాటతోనే ప్రపంచాన్ని భారతవైపు తిప్పుకునేలా చేశారు. చికాగోలో సర్వమత సమ్మేళనం 1893, సెప్టెంబరు 11న ప్రారంభమైంది. ఈ మహాసభకు వివిధ దేశాలకు చెందిన వేలాది మంది ప్రతినిధులు హాజరయ్యారు.



వీరందరిలో కెల్లా భారత్ తరఫున పాల్గొన్న స్వామి వివేకానంద పిన్న వయస్కుడు. ఈ సమ్మేళనానికి హాజరైన వారంత తమ ప్రసంగ పాఠాలను ముందుగానే తయారు చేసుకున్నారు. అయితే స్వామిజీ దగ్గర అలాంటిదేమి లేదు. అందుకే తన ప్రసంగాన్ని చివరలో ఉంచమని సభాధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. అయితే వివేకానందుడు దాదాపు రెండు నెల ముందే అమెరికా చేరుకున్నారు. స్వామిజీ చికాగో నగరానికి జూలైలోనే చేరుకొన్నారు. కానీ విశ్వమత సభలు సెప్టెంబరులో ప్రారంభమవుతాయని, ఆ సభల్లో పాల్గొనడానికి ధ్రువ పత్రాలు తప్పనిసరి అని, అవి ఉన్నా వక్తలను అనుమతించే సమయం ఎప్పుడో దాటి పోయిందని తెలిసి బాధపడ్డారు. అక్కడి వాతావరణానికి తట్టుకోలేక ఇబ్బంది పడ్డారు. బోస్టన్ నగరంలో ఖర్చు తక్కువని ఎవరో చెప్పగా విని అక్కడకు రైలులో వెళ్లారు . బోస్టన్ చేరుకున్న వివేకానందుడికి హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జేహెచ్ రైట్స్‌తో పరిచయం ఏర్పడింది. విశ్వమత సభలో పాల్గొనడానికి తనకు అనుమతి పత్రం కావాలని స్వామిజీ ఆ ప్రొఫెసర్‌ను అడిగితే... మిమ్మల్ని ధ్రువపత్రం అడగడమంటే "సూర్యుడికి ప్రకాశించే హక్కు ఎవరిచ్చారని అడగడమే" అని చెప్పి "ఈ వ్యక్తి మేధస్సు, పాండిత్యం మన దేశంలోని గొప్ప గొప్ప పండితులను అందరిని కలిపితే వచ్చే పాండిత్యం కన్నా చాలా గొప్పదని అందులో రాశారు. అమెరికా సోదర సోదరీ మణులారా.. అని స్వామి వివేకానంద తన ప్రసంగాన్ని ప్రారంభించగానే దాదాపు మూడు నిమిషాల పాటు కరతాల ధ్వనులతో ప్రాంగణం దద్దరిల్లింది. వివేకానందుడి ప్రేమ పూర్వక పిలుపునకు సభికులు దాసోహం అన్నారు. భారతీయ ధర్మం అన్ని మతాలను గౌరవిస్తుందని, చిన్న చిన్న నదులు ప్రవహించి చివరికి సముద్రంలో చేరిన విధంగా అన్ని మతాల గమ్యం భగవంతుడిని చేరుకోవడమేని అన్నారు. దీని కోసం ఎవరూ మతం మార్చుకోవాల్సిన అవసరం లేదని, తమ మతం మాత్రమే గొప్పదని భావించే వారు బావిలో కప్పల లాంటి వారని వ్యాఖ్యానించారు. ఆ అద్భుత ప్రసంగం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో స్వామిజీ గొప్పదనమే కాదు, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చింది. ఫోటోతో పాటు స్వామి వివేకానంద –ది సైక్లోనిక్ మాంక్ ఆఫ్ ఇండియా అని పోస్టర్స్ ముద్రించి చికాగో నగరంలో వేలాడదీశారు. ఇది జరిగి నేటికి 131ఏళ్లు పూర్తయింది.


## రాహుల్ ఎన్నటికీ దేశ ప్రధాని కాలేరు : లలన్ సింగ్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో కాషాయ పాలకులే లక్ష్యంగా విమర్శలు గుప్పించడంతో బీజేపీ నేతలు వరుసగా రియాక్టవుతున్నారు. రాహుల్‌కు దేశభక్తి లేదని, విదేశీ గడ్డపై దేశాన్ని విమర్శించడం ఆయనకు తగదని కాషాయ నేతలు మండిపడుతున్నారు. విదేశీ వేదికలపై భారత్‌ను అవమానించడం చైనాను ప్రశంసించడం రాహుల్‌కు అలవాటుగా మారిందని దుయ్యబడుతున్నారు. ఇక రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ (లలన్) సింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లలన్ సింగ్ మంగళవారం పట్నాలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాహుల్ గాంధీకి దేశభక్తి లేదని, ఆయన విదేశాలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటారని అన్నారు. రాహుల్‌కు పరిణితి లేదని, ఆయన ఇంకా నేర్చుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని పాలించాలని రాహుల్ కలలు కంటున్నారని, కానీ ఆయన కలలు ఎన్నటికీ నెరవేరవని లలన్ సింగ్ ఎద్దేవా చేశారు. కాగా,వరుస ఓటముల షాక్‌తో విదేశీ పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తన అసహనం వెళ్లగక్కుతున్నారని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. విదేశీ గడ్డపై సొంత దేశాన్ని విమర్శించడం దేశభక్తి కలిగిన వారు చేయాల్సిన పని కాదని హితవు పలికారు.




## ఎలక్ట్రానిక్స్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం..

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ పరికరాలు తయారయ్యే ఓ కంపెనీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించాయి. దాంతో ఆ కంపెనీ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దాంతో వారు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. గాంధీధామ్ మున్సిపాలిటీ, అంజార్ మున్సిపాలిటీ, కాండ్లా టింబర్ అసోసియేషన్‌లకు చెందిన ఎనిమిది ఫైరింజన్‌ల సాయంతో ఫైర్ ఫైటర్‌లు మంటలను ఆర్పుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా ప్రాణాలు కోల్పోయారా, ఎవరికైనా గాయాలయ్యాయా..? అనే వివరాలు తెలియాల్సి ఉంది.



## వరద బాధితులను ఆదుకోవాలి

ఖమ్మం,సెప్టెంబర్ 10, (న్యూస్ పల్స్)తుఫాను మున్నేరు వరదల వలన నష్టపోయిన బాధితులని,రైతులని వెంటనే ఆదుకోవాలని ఖమ్మం కలెక్టరేట్ వద్ద వద్ద సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసి ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పది రోజుల నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తుఫాను వలన విస్తారంగా భారీ వర్షాలు కురవడంతో వరదల మూలంగా మున్నేరు వరద ప్రవాహంతో ఖమ్మం నగరం అతలాకుతలం అయిందన్నారు. ఖమ్మం నగరంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, బొక్కలగడ్డ, సారధినగర్, మోతీనగర్, జలగంనగర్, ప్రకాష్ నగర్, దానవాయిగూడెం, రామన్నపేట, ధంసలాపురం, కవిరాజునగర్ తదితర ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరి కొన్ని ఇండ్లు కొట్టుకుపోయయి. ఇండ్లలో విలువైన సామాన్లు, బట్టలు కొట్టుకుపోయయి. జిల్లాలో ఇప్పటికే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ పంటలు వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, పెసర తదితర పంటలు దెబ్బతిన్నాయి. పశువులు, మేకలు, కోళ్లు, చేపలు సైతం కొట్టుకొని పోయి చనిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రాణ, ఆస్తి, పంట నష్టాల బాధితులను వెంటనే సమగ్రమైన సర్వేలు నిర్వహించి ఆదుకోవాలని కోరారు. తుపాను వరదలలో కొట్టుకొని పోయి చనిపోయిన వారికి 25 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో నష్టపోయిన ప్రజలకు ఆస్తినష్టం అంచనావేసి పరిహారం అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పెసరతో పాటు దెబ్బతిన్న అన్ని పంటలకు సర్వే చేసి నష్టపరిహారం అందించాల న్నారు. ఆహార పంటలకు 25000, వాణిజ్య పంటలకు 50,000 నష్టపరిహారంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా ఖమ్మం నగరంలో ఇండ్లు కోల్పోయిన వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేసి కట్టించాలనీ కోరారు. జిల్లా వ్యాప్తంగా పశువులు, మేకలు, కోళ్లు, చేపలు తదితర చనిపోయినజంతు నష్టాలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలనీ డిమాండ్ చేశారు. అనంతరం వినతులతో కూడిన పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందించారు.

## కోచింగ్ సెంటర్లపై నమ్మకం లేదు.. అలాంటి వారికే అవి అవసరం : నారాయణ మూర్తి

న్యూఢిల్లీ: కోచింగ్ క్లాసెస్ పై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. కోచింగ్ సెంటర్లపై తనకు నమ్మకం లేదన్నారు. క్లాస్ రూంలో టీచర్లు చెప్పే పాఠాలపై శ్రద్ధ పెట్టని వారికే కోచింగ్ క్లాసులు అవసరమని వ్యాఖ్యానించారు. బెంగళూరులో జరిగిన ఓ పుస్తకావిష్కరణలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐఐటీలు, నీట్ వంటి కోచింగ్ ఇన్ స్టిట్యూట్‌లు ఏ విధంగా ఉపయోపడతాయి..? అనే ప్రశ్నకు నారాయణ మూర్తి ఈ విధంగా స్పందించారు. 'కోచింగ్ సెంటర్లపై నాకు నమ్మకం లేదు. కోచింగ్ క్లాసులకు వెళ్ళే చాలా మంది విద్యార్థులు స్కూల్లో టీచర్లు చెప్పే పాఠాలను జాగ్రత్తగా విననివారే. లేదంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువులో సాయం చేయలేని స్థితిలో ఉండి ఉంటారు. అలాంటి వాళ్లే కోచింగ్ సెంటర్ల వైపు మొగ్గుచూపుతారు. పిల్లలు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ఈ కోచింగ్ సెంటర్లు తప్పుడు మార్గంగా నిలుస్తున్నాయి' అని నారాయణమూర్తి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎలా నేర్చుకోవాలో తెలుసుకోవడమే అసలైన విద్యావిధానమని ఈ సందర్భంగా నారాయణమూర్తి అన్నారు. దురదృష్టవశాత్తు మన దేశంలో బట్టీ చదువులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. దీని వల్ల విద్యార్థుల్లో ఆలోచించే శక్తి ఉండటం లేదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు చదువుకోవడానికి ఇంట్లో క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని కల్పించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పుస్తకాలు పట్టుకుని చదివితే వారిని చూసి పిల్లలకి కూడా చదువుకోవాలన్న ఆసక్తి కలుగుతుందని వివరించారు.



# రాజ్యసభలోనూ...ఇక టీడీపీ

నెల్లూరు, సెప్టెంబర్ 10, ఏపీలో వైసిపి క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. మొన్నటి ఎన్నికల్లో 11 స్థానాలకి పరిమితం అయ్యింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ తరుణంలో ఆ పార్టీకి రాజ్యసభ సభ్యులు కొండంత అండగా కనిపించారు.సార్వత్రిక ఎన్నికల్లో నాలుగు లోక్ సభ సీట్లు మాత్రమే ఆ పార్టీకి దక్కాయి. కానీ రాజ్యసభ స్థానాలకు సంబంధించి 11 మంది సభ్యుల బలం ఆ పార్టీకి ఉంది.వారి ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి దగ్గర కావాలన్నది జగన్ ప్లాన్. అయితే ఇప్పటికే చంద్రబాబు కేంద్ర పెద్దలకు దగ్గరయ్యారు. ఎన్డీఏ 3 లో కీలకంగా మారారు.ఈ తరుణంలో రాజ్యసభ సభ్యుల ద్వారా రాజకీయం చేయాలని జగన్ భావించారు. తన అవసరం బిజెపికి వస్తుందని ఆశించారు. అందుకే లోక్సభ స్పీకర్ ఎన్నిక సమయంలో అడిగిందే తడవుగా జగన్ మద్దతు ప్రకటించారు. ఇదే మాదిరిగా బిజెపి రాజ్యసభలో తన సాయాన్ని అర్థిస్తుందని భావించారు.రాజ్యసభలో బిజెపికి తగినంత బలం లేకపోవడమే అందుకు కారణం. సార్వత్రిక ఎన్నికల్లో చాలామంది బిజెపి రాజ్యసభ సభ్యులు ఎంపీలుగా పోటీ చేశారు.ఎన్నికల్లో అనూహ్యంగా ప్రతిపక్షాలు పుంజుకోవడంతో బలమైన అభ్యర్థులను బరిలో దించాలని భావించి.. బిజెపి రాజ్యసభ సభ్యులను పోటీ చేయించింది. వారు ఎంపీలుగా గెలిచారు. దీంతో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అందుకే రాజ్యసభలోబిజెపికి బలం తగ్గింది. ఆ బలాన్ని భర్తీ చేసి బిజెపికి దగ్గర కావాలని జగన్ భావించారు.అయితే ఇప్పుడు బిజెపికి సొంతంగానే రాజ్యసభలో బలం ఏర్పడింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లోబిజెపి ప్రాతినిధ్యం పెరిగింది.కొన్ని రాష్ట్రాల్లో వ్యూహాత్మకంగా రాజ్యసభ సభ్యులు పదవులకు రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నారు.అటువంటి వారి స్థానంలో బిజెపి సభ్యులేరాజ్యసభ సభ్యులుగా ఎన్నికవుతున్నారు.దీంతో బిజెపికి బలం చేకూరుతోంది. రాజ్యసభలో సంపూర్ణ అధిక్యత సాధించింది బిజెపి. దీంతో వైసిపి ఆశలు నెరవేరలేదు. రాజ్యసభ సభ్యులతో రాజకీయం చేయాలని భావించిన జగన్ వ్యూహం ఫెయిల్ అయింది.ప్రస్తుతం రాజ్యసభలో ఎన్డీఏ బలం 119.ఇందులో బిజెపికి సొంతంగా 96 మంది సభ్యులు ఉన్నారు. మిగతావారు మిత్రపక్షాలకు చెందినవారు. రాజ్యసభలో ఏదైనా బిల్లును ప్రవేశపెట్టాలంటే అవసరమైన సాధారణ మెజారిటీ 117. అంటే కావలసిన దానికంటే రెండు సీట్లు అదనంగా ఎన్డీఏకు ఉన్నాయి. దీంతో రాజ్యసభ సభ్యుల ద్వారా బిజెపికి దగ్గర కావాలన్న వైసీపీ ఆశలు నీరుగారిపోయాయి. ఇప్పటినుంచి కేంద్రంలో బిజెపి రాజ్యసభ సభ్యుల పెరుగుదలే కానీ? తగ్గే ఛాన్స్ లేదుప్రస్తుతంతెలుగుదేశం పార్టీకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం.. 165 స్థానాల్లో గెలుపొందడంతో రాజ్యసభ సభ్యుల ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో వైసీపీకి బలం తగ్గుతోంది. ఇటీవలే ఆ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు రాజీనామా చేశారు. ఆ పార్టీ బలం తొమ్మిదికి తగ్గింది. అయితే ఇప్పుడు బిజెపి రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దక్కించుకోవడంతో.. రాజ్యసభ సభ్యుల ద్వారా బిజెపికి దగ్గర కావాలన్నా జగన్ ప్రభుత్వం ఫలించే అవకాశం లేదు.

# సందర్శకులు చూస్తుండగానే వెనక్కి వెళ్లిన సముద్రం

### 8 వందల మీటర్ల పైబడి వెనక్కి

పిఠాపురం,నిత్యం సముద్రపు అలలతో ఎగసిపడే ఉప్పాడ సముద్రం సందర్శికులు బీచ్ లో ఉండగానే ఒక్కసారిగా వెనక్కి వెళ్ళింది. సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్రం ఒక్కసారిగా సుమారు 8 వందల మీటర్లు వెనక్కి వెళ్ళింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, బీచ్ సందర్శకులు ఒక్కసారిగా అవ్వకపోతున్నారు. నిత్యం ఎగసిపడుతూ బీచ్ రోడ్డుపై చేరుకునే అలల తాకిడి లేకపోవడంతో ప్రయాణికులు, స్థానిక మత్స్యకారులు,.బీచ్ సందర్శకులు సముద్రం వెనక్కి వెళ్లిందంటే రానున్న రోజుల్లో మరింత విపత్తు సంభవించే సందర్భం ఉండవచ్చని తెలుపుతున్నారు.సుబ్బంపేట, ఎస్ పి జి ఎల్ శివారు వద్ద సముద్ర తీరం వెనక్కి వెళ్లడంతో ఒకపక్క భయాందోళన గురైనప్పటికీ,,అదే చోట మత్స్యకార పిల్లలు తీరం వద్దఆటలాడుకుంటు న్నారు.ఒకపక్క తుఫాను,ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు. సముద్రం నీటిమట్టం పెరుగుదల కల్పించాలని,అలాంటిది సముద్రం వెనక్కి వెళ్లడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని పలువురు మేధావులు తెలియపరుస్తున్నారు. సముద్రం వెనక్కి వెళ్లిన చోట గతంలో ఎప్పుడు వెళ్లలేదని స్థానికులు చెబుతున్నారు.. ఒకవేళ ఆటుపోటుల వల్ల ఇలా జరిగిందా మరి ఏమైనా విపత్తు సంభవిస్తుందా అన్న కోణాల్లో ఆలోచనలో పడ్డారు. ఏదేమైనా సముద్రం వెనక్కి వెళ్లడంతో స్థానిక మత్స్యకారులు, ప్రజలు, సందర్శికులు భయబ్రాంతులకు గురవుతున్నారు.

# న్యూయార్క్ 9/11 దాడులకు 23ఏళ్లు...!

అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమానాలను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. సెప్టెంబర్ 11... ఈరోజును ప్రపంచమంతా గుర్తుచేసుకుంటుంది. ఎందుకంటే ఇదేరోజున అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి జరిగింది. దీంతో ప్రపంచ ప్రజలు ఉలిక్కిపడ్డారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి చేసిన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. ఈ దుర్ఘటన జరిగి 23ఏళ్లు గడిచినా.. నేటికి అమెరికన్లే కాదు... ప్రపంచ ప్రజలు కూడా ఈ దుర్ఘటనను మరిచిపోలేరు. అల్‌ఖైదా ఉగ్రమూక విమానదాడులు జరిపి దాదాపు మూడువేల మందిని పొట్టన పెట్టుకున్నారు.అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమానాలను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. ఉగ్రదాడితో వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ ట్విన్ టవర్స్ నేలకూలాయి. ఈ దాడుల్లో సుమారు మూడువేల మంది చనిపోగా... మరో ఆరువేల మంది గాయాలపాలయ్యారు. 9/11దాడులతో మనదేశ వాణిజ్య రాజధాని ముంబై సహా అనేక దేశాల్లో పలు కీలక నగరాల్ని అమెరికా విదేశాంగ శాఖ అప్రమత్తం చేసింది. దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, అణుకేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.అమెరికా న్యూయార్క్ నగరంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నేటితో 23ఏళ్లు పూర్తయ్యాయి. అందుకే సెప్టెంబర్ 11 అంటే చాలు అమెరికన్లు ఉలిక్కిపడుతుంటారు. అల్‌ఖైదా ఉగ్రవాదులు స?ష్టించిన ఈ భీకర విధ్వంసం నుంచి తేరుకోవడానికి అమెరికాకు చాలా ఏళ్లే పట్టింది. అనంతరం ఉగ్రమూకల ఏరివేత చర్యల్లో భాగంగా అమెరికా తమ బలగాల్ని ఆఫ్ఘాన్‌లో మోహరించి ..సరిగ్గా న్యూయార్క్ దాడులు జరిగిన పదేళ్లకు అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను తుదముట్టించింది.

# ఏటీఎం దొంగ అరెస్టు

ఏలూరు,ఏలూరు జిల్లాలో ఏటీఎం దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 46 వేల రూపాయలు రికవరీ చేసినట్లు ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ తెలిపారు డీఎస్పీ కార్యాలయంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాకు చెందిన ఐ పోలవరం గ్రామానికి చెందిన వ్యక్తి పళ్ళ సురేంద్ర కుమార్ అనే వ్యక్తి మీద 60 కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు సదరు ముద్దాయి కైకలూరు లోని ఏటీఎం దగ్గర ఒక వృద్ధున్ని మోసం చేసి అతని పిన్కోడ్ సహాయంతో డబ్బులు డ్రా చేసుకుని వెళ్లిపోయినట్లు కేసు నమోదు అయింది. దీంతో ఏలూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రవణ్ కుమార్ ఆదేశాల ప్రకారం కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి కృష్ణ సలహాలతో సదరు ముద్దాయిని కైకలూరులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద తెలిపారు.

# దువ్వాడ షాకింగ్ డెసిషన్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 10,ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీ ఎపిసోడ్లో కీలక ట్విస్ట్. ఎమ్మెల్సీ దువ్వాడ, ఆయన సన్నిహితురాలు మాధురి, భార్య దువ్వాడ వాణి మధ్య సాగుతున్న ట్రయాంగిల్ స్టోరీ మరో మలుపు తిరిగింది. మాధురితో తాను నివాసం ఉంటున్న ఇంటి విషయంలో భార్య దువ్వాడ వాణి, పిల్లల నుంచి ఎదురవుతున్న అభ్యంతరాల నేపథ్యంలో శ్రీనివాస్ నోరు విప్పారు. ఆ ఇంటి విషయంలో ఏం జరిగిందో వివరించే ప్రయత్నం చేశారు. మీడియా సమక్షంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కు సన్నిహితురాలు మాధురి ఫోన్ చేశారు. ఫోన్లోనే ఆమెకు ఇంటిపై దువ్వాడ క్లారిటీ ఇచ్చారు. మాధురికి తాను రెండు కోట్లు అప్పుగా ఉన్నానని.. ఇంటి నిర్మాణంతోపాటు రాజకీయ అవసరాల కోసం ఆ డబ్బు వాడుకున్నట్లు చెప్పుకొచ్చారు. చింతాడ పార్వతీశం అనే వ్యక్తికి సైతం60 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉందని వెల్లడించారు. అందుకే తన కొత్త ఇల్లు మాధురికి చెందుతుందని సంకేతాలు ఇచ్చారు దువ్వాడ. ఇప్పటికే రిజిస్ట్రేషన్ కూడా చేసినట్లు చెప్పుకొచ్చారు. దీంతో ఈ వివాదం యు టర్న్ తీసుకుంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన వ్యాపారాలు దెబ్బతిన్నాయని దువ్వాడ శ్రీనివాస్ చెబుతున్నారు. గత ఐదేళ్లుగా దువ్వాడ దూకుడుగా ఉండేవారు. ఎమ్మెల్సీ పదవితో పాటు టెక్కలి ఇన్చార్జిగా ఉంటూ కింజరాపు కుటుంబానికి తరచూ సవాల్ చేసేవారు. రాజకీయాల్లో ఉంటూనే క్వారీ వ్యాపారాలు నడిపేవారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో ఆ వ్యాపారాలన్నీ మూత పడినట్లు చెబుతున్నారు. తనకు కేవలం ఈ ఇల్లు మాత్రమే ఆస్తిగా ఉందని చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు ఆ ఇంటిని కూడా అప్పు కింద ఇచ్చేసినట్లు సంకీర్తన పంపించారు దువ్వాడ.మరోవైపు తన ఆస్తి అని చెబుతున్న ఇంటిలో దువ్వాడ వాణికి ప్రవేశం లేదని మాధురి తేల్చి చెప్తున్నారు. దువ్వాడ శ్రీనివాస్ ఇంటిని కబ్జా చేసేందుకు వాణి ప్రయత్నం చేశారని మాధురి ఆరోపిస్తున్నారు. దువ్వాడ శ్రీనివాస్ తో మాట్లాడిన ఫోన్ సంభాషణలీకేజీలో వాణి సూత్రధారి అని ఆరోపించారు. ఏఐ వాయిస్ రికార్డ్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. గత కొన్నేళ్లుగా ఆ దంపతుల మధ్య విభేదాలు ఉన్న విషయాన్ని మాధురి ప్రస్తావిస్తున్నారు.అయితే ఇంటి విషయంలో దువ్వాడ శ్రీనివాస్ క్లారిటీ ఇవ్వడంతో.. దువ్వాడ వాణి, ఆమె పిల్లలు ఇంటిని ఖాళీ చేశారు. మాధురి ఆ ఇంటిని స్వాధీనం చేసుకున్నారు. ఇంకోవైపు అదే ఇంటిని పార్టీ కార్యక్రమాల నిర్వహణకు దువ్వాడ శ్రీనివాస్ కు అద్దెకు ఇస్తానని మాధురి ప్రకటించారు. మొత్తానికైతే ఈ వివాదం కొత్త మలుపు తిరిగినట్లు అయింది. ప్రెస్ మీట్ పెట్టి మరిన్ని వివరాలు వెల్లడిస్తానని దువ్వాడ శ్రీనివాస్ ప్రకటించడం విశేషం.

# వృథాగా నేలపాలు చేస్తుంటే.. చూస్తూ ఊరుకోలేకపోయాం సర్..

### పోలీసుల ముందే మద్యం బాటిళ్లతో ఉడాయించిన మందుబాబులు

గుంటూరు సెప్టెంబర్ 10 గుంటూరు జిల్లాలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. అక్రమ మద్యం బాటిళ్లను పోలీసులు ధ్వంసం చేస్తుండగా అక్కడికి వచ్చిన కొందరు మందుబాబులు వాటిని పట్టుకుని అక్కడి నుంచి పారిపోయారు. ఊహించని సంఘటనతో షాకైన పోలీసులు మందుబాబులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది.కొంతకాలంగా అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం బాటిళ్లను గుంటూరు పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయం నుంచి సీజ్ చేసిన మద్యం బాటిళ్లను నిల్వ ఉంచుతూ వస్తున్నారు. అయితే మద్యం బాటిళ్లు పెరిగిపోతుండటంతో వాటిని స్టోర్ చేయడం కూడా కష్టమవుతుంది. ఈ నేపథ్యంలోనే ఉన్నతాధికారుల ఆదేశాలతో రూ.50లక్షల విలువ చేసే సుమారు 24వేల మద్యం బాటిళ్లను సోమవారం ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏటుకూరు రోడ్డులోని నల్లచెరువులోని డంపింగ్ యార్డులో మద్యం సీసాలను ధ్వంసం చేశారు.అయితే మద్యం సీసాలను తొక్కించేందుకు ప్రొక్లెయినర్ రావడం ఆలస్యమైంది. దీంతో పొక్లెయినర్ వచ్చి మద్యం సీసాలను తొక్కించడం ప్రారంభించిన కొద్దిసేపటికే అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మద్యం సీసాలను తొక్కిస్తున్నారనే విషయం తెలియడంతో అక్కడకు స్థానికులు పెద్ద ఎత్తున వచ్చారు. అధికారులు వెళ్లిపోవడంతో కొందరు మందుబాబులు అమాంతం అక్కడి నుంచి మద్యం బాటిళ్లను పట్టుకుని పారిపోయారు. పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినా.. వారి ముందే సీసాలు ఎత్తుకెళ్లారు. వీరిలో కొంతమందిని పోలీసులు పట్టుకుని నిలదీయగా.. వృథాగా నేలపాలు చేస్తుంటే.. చూస్తూ ఊరుకోలేకపోయాం సర్.. క్షమించండి అంటూ చెప్పుకొచ్చారు. కాగా, పారిపోయిన వారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మళ్లీ బోట్ గేమ్...

గుంటూరు, సెప్టెంబర్ 10బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటన.. పూర్తిగా పొలిటికల్ టర్న్ తీసుకుంది. కుట్ర కోణం ఉందని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. డైవర్షన్ పాలిటిక్స్ అని వైసీపీ కౌంటర్ ఎటాక్‌కి దిగుతోంది. ఇంతకీ ఎవరి వాదనలో నిజముంది? అనేది ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. ప్రకాశం బ్యారేజీకి లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తింది. సరిగ్గా ఆ సమయంలోనే మెరుపు వేగంతో కొట్టుకొచ్చిన పడవలు బ్యారేజీని ఢీకొట్టాయి. ఆ క్రమంలో 67, 69, 70 గేట్ల దగ్గర దాదాపు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. అయితే కొట్టుకొచ్చిన బోట్ల కోసం యజమానులెవరూ రాకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో విచారణ జరపాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఇరిగేషన్ శాఖ అధికారులు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు కొట్టుకొచ్చిన వాటిలో మూడు పడవలు కుక్కలగడ్డ ఉషాద్రికి చెందినవిగా గుర్తించారు. ఉషాద్రితో పాటు సూరాయపా లెం వాసి కోమటిరెడ్డి రామ్మోహన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడ కోర్టుకి తరలించారు. బోట్ల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.బ్యారేజీలోకి పడవలు ఎలా వచ్చాయి? ఎందుకొచ్చాయి? బ్యారేజీని పడవలు ఢీకొట్టిన సమయంలో 11లక్షల 20వేల క్యూసెక్కుల వరద వచ్చిందని.. పడవలు ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్ విరిగిపోయే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఒకవేళ పిల్లర్‌ను ఢీకొడితే పరిస్థితి వేరేలా ఉండేదని చంద్రబాబు పేర్కొన్నారు. మూడు పడవలకి వైసీపీ పార్టీ రంగులు ఉన్నాయని.. తప్పులు చేసిన వైసీపీ ఎదురు దాడి చేయడమేంటి? అంటూ ప్రశ్నించారు. బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటనపై హోంమంత్రి అనిత అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు.. కుట్ర చేసి ఉండొచ్చంటూ పేర్కొన్నారు

# ప్రహసనంగా మారుతున్న ఫ్రీ ఇసుక



ఒంగోలు, సెప్టెంబర్ 10, అవును.. ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఇదే చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు కళ్లు కప్పి మరీ టీడీపీ నేతలు అడ్డంగా దోపిడీకి పాల్పడుతున్నారు. చంద్రబాబు నాయుడుకు మాత్రం క్షేత్ర స్థాయిలో సమాచారం అందకపోవడంతో అంతా ఒకే అని అనుకుంటున్నారు. ఆయన దగ్గర ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇదంతా ఎక్కడో కాదు. ఉచిత ఇసుక పంపిణీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రహసనంగా మారింది. ఇది రానున్న కాలంలో ప్రభుత్వానికి పెద్దయెత్తున చెడ్డ పేరు తెచ్చే అవకాశముందంటున్నారు. అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఉచిత ఇసుకను టీడీపీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. తెలుగుదేశం పార్టీ ఐదేళ్లు ప్రతిపక్షంలో ఉంది. పార్టీ అధికారంలోకి రావడానికి ద్వితీయ శ్రేణి నాయకులు దగ్గర నుంచి అందరూ సమిష్టి కృషి చేశారు. అందుకే అంత పెద్దయెత్తున విజయం లభించింది. కూటమిగా ఏర్పడినా ఓట్లు బదిలీని సక్రమంగా చేయించడం వల్లనే ఇంతటి సూపర్ విక్టరీని కొట్టగలిగింది. అయితే అధికారంలోకి రావడానికి టీడీపీ నేతలు బాగానే ఖర్చు పెట్టారు. ఇప్పుడు వాటన్నింటినీ రికవరీ చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అందుకు ఉచిత ఇసుక విధానాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని టీడీపీ నేతలు కొందరు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు,తామే ఇసుకను తోడి రవాణా చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఒక్కొక్కటిగా ఈ విషయాలు బయటపడతున్నాయి. దాదాపు ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యేల ప్రధాన అనుచరులు ఈ దోపిడీకి తెరదించారు. కొన్ని చోట్ల ఎమ్మెల్యేల ప్రమేయం కూడా ఉందంటున్నారు. రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ తమ అనుచరులు అక్రమంగా ఇసుక దోపిడీ చేస్తున్నారని పత్రికల్లో కథనాలు వచ్చిందానిపై రిపోర్టర్ కు వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఈ నియోజకవర్గంలో పెద్దయెత్తున ఇసుక దందా జరుగుతుందని అర్థమయిపోతుంది. దీనిపై చంద్రబాబు సీరియస్ అయినట్లు సమాచారం. మరోవైపు తాడిపత్రిలోనూ అదే జరుగుతుంది. ఈ విషయాన్ని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి స్వయంగా వీడియో విడుదల చేయడం సంచలనమే అయింది. తన దగ్గర పనిచే?సే వాళ్లే ఇసుక వ్యాపారం చేస్తున్నారన్నారు. తన అనుచరులు ఇరవై ఐదు మంది వరకూ ఇసుక వ్యాపారం చేసుకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఉచిత ఇసుక విధానానికి అద్దం పడుతున్నాయి. ఇలా అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉందన్న కథనాలు వస్తున్నాయి. భవన నిర్మాణ కార్మికుల కోసం, నిర్మాణ పనులు వేగంగా జరగడానికి, రియల్ ఎస్టేట్ విస్తరించడానికి ఉపయోగపడుతుందని చంద్రబాబు ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తే దానికి టీడీపీ నేతలే గండి కొడుతుండటం హాట్ టాపిక్ గా మారింది.

# ఏలేరు జలాశయం నుంచి నీరు విడుదల

ప్రత్తిపాడు, ఏలేరు జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటి ప్రవాహం ఈ రాత్రికి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి కోరారు. ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం 24.11 టిఎంసిలు కాగా ప్రస్తుతం 23.23 టీఎంసీలు రిజర్వాయర్లో ఉందని, పై నుండి 46,405 క్యూసెక్కుల నీరు రాగా 25,275 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని తద్వారా పల్లపు ప్రాంతాల లోకి నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున ముందుగా ప్రజలు అప్రమత్తంగా ఉండి పునరావస కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . ప్రజలకు ఏటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే సంబంధిత తాసిల్దార్ లకు సమాచారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

# సముద్రంలో యువకుడు గల్లంతు

వాగాడు ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలం తూపిలి పాలెం లో సముద్రం తీరంలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణేష్ నిమజ్జనానికి వచ్చిన ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు గల్లంతు కాగా వారిలో ఇద్దరు యువకులను పోలీసులు కాపాడారు. మరో యువకుడు ఆచూకీ లభ్యం కాలేదు. గల్లంతైన వ్యక్తి నాయుడుపేటకు చెందిన మునిరాజా గా పోలీసులు గుర్తించారు. నాయుడుపేట నుండి వచ్చి గణేష్ నిమజ్జనం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైన మరో ఇద్దరు యువకులను పోలీసులు చికిత్స నిమిత్తం స్థానిక బాలిరెడ్డి పాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గల్లంతయిన మునిరాజా కోసం మెరైన్ సిబ్బందితో కలిసి పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.

## పిఠాపురం లో సహాయక శిబిరాలను ఏర్పాటు చేయాలి

పిఠాపురం,పిఠాపురం నియోజకవర్గంలో వరద బాధితులకు ముందుగానే శిబిరాల్ని ఏర్పాటుచేసి,అక్కడ వారికి అవసరమైన త్రాగునీరు,ఆహారం,వైద్యం సహాయక చర్యలు అందించి ఆదుకోవాలని వైఎస్సార్సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.పిఠాపురంలోని పార్టీ ఆమె సమావేశమయ్యారు.పార్టీ శ్రేణులు కూడా వరద బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వంగా గీతావిశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు..సమావేశంలో గండేపల్లి బాబీ,రావుల మాధవరావు,బత్తుల సాయి,ఉలవల భూషణం,కొత్తెం దత్తుడు,పెదపాటి రాజేష్,సామరౌతు లలిత,గ్రంధి గణేష్,పిఠాని కాశీ,వరదా శేషు తదితరులు పాల్గొన్నారు..

## విజయవాడ వరద బాధితులకు అండగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...





ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 10 విభారె న్యూస్ :- మీకు అండగా మేమున్నాం బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని బాధితులు ఎవరు ఆందోళన పడాల్సిన భయపడాల్సిన పనిలేదని భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో సహాయక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఆమె పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ 47 వ డివిజన్ బాధ్యతలు తమకు అప్పగించాలన్నారు. దీంతో తాము 45 డివిజన్లో పర్యటిస్తూ బాధితులకు ధైర్యం చెప్పడంతో పాటు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు. స్థానికులతో మాట్లాడి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. బాధితుల ఇబ్బందులను స్వయంగా చూసి తెలుసుకుంటున్నామన్నారు. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం కానీ భయపడాల్సిన అవసరం గానీ లేదని చెప్పారు. మీకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని భరోసా కల్పిస్తున్నామన్నారు. మీ ఇబ్బందులను పూర్తిగా తొలగిస్తామన్నారు. ఎవరికి ఇబ్బంది కలిగిన తమ సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వరద ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ, నాయకులు కార్యకర్తలు 24 గంటలు పనిచేస్తుందన్నారు. వరద ప్రాంతాల్లో బాధితులుమకు ఉండగా ఉండేందుకు వేల మంది నాయకులు, అధికారులు, సేవా సంఘాలు పాల్గొంటున్నాయన్నారు బాధితుల అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం 24 గంటలు పనిచేస్తుందన్నారు

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం...





విభారే న్యూస్ కర్నూలు, ప్రతినిధి సెప్టెంబర్ 10: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎస్.పి.మ్యాస్ట్రో మార్గదర్శకత్వం లో స్థాపించబడిన అంతర్జాతీయ ఓమౌజయా యువ చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో "ప్రపంచ ఆత్మహత్య నివారణ" దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలులోని ప్రభుత్వ ఒకోషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ బాబు సహకారంతో "ఆత్మహత్యల ధోరణి - వాటి నివారణ" పై వ్యాస రచనా పోటీలు మరియు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డా. బి.రమేష్ బాబు ప్రసంగిస్తూ యువతను ఆత్మహత్యల వైపు దారితీసే ఆలోచనలు, పరిస్థితులు, వాటిని ఎలా అధిగమిం చాలనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగస్వామి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో మనోస్థైర్యం నిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వారిని అభినందించారు. వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థు లకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐఏయూవైఎస్ఏ సంస్థ జిల్లా ప్రతినిధులు హుస్సేన్ బాషా, సభ్యులు బుద్ధి రాజ్, విశ్వనాథ్, సూర్య తేజ, యూసఫ్, చేతన, సురేష్, మాధవరావు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కొరకు సహకార బ్యాంక్ ఆర్థిక విరాళం



కర్నూలు :జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ తరపున రూ. 5లక్షలు, 43 సహకార సంఘాల తరపున రూ. 4లక్షల 30వేల చెక్కును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారికి అందజేసిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిఈఓ విజయకుమార్, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, డిసిఓ రామాంజనేయులు, సహకార సంఘం సభ్యులు తదితరులు×

# బ్యాంకర్లు పేదలకు అండగా నిలవాలి

**ప్రతి గ్రామంలో బ్యాంకింగ్ డే నిర్వహించి అవసరాల్లో ఉన్న రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువతను గుర్తించి, రుణాలు మంజూరు చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్**



కర్నూలువిభారే న్యూస్ : అవసరాల్లో ఉన్న పేదలకు బ్యాంకర్లు రుణాల మంజూరు చేసి అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకర్ల కు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ఆఅఅ) సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా కలెక్టర్ పేదలకు రుణాల మంజూరు పై బ్యాంకర్లు, అధికారులతో చర్చించారు. అనారోగ్య రీత్యా బాధపడుతున్న వారికి, అప్పుల్లో ఉన్న రైతులకు, డబ్బు లేక పై చదువులకు వెళ్ళలేని విద్యార్థులకు, పెట్టుబడి పెట్టలేక ఏ ఉపాధి లేని నిరుద్యోగ యువతకు సహాయం చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ బ్యాంకర్లు, అధికారులను ఆదేశించారు... విద్యా రుణాలు, స్టాండప్ ఇండియా, ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్లు, ఖఓఇఉఖ, ముద్ర తదితర పథకాలు ఎన్నో ఉన్నాయి, బ్యాంకర్లు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు, కాబట్టి గ్రామాల్లో అవసరాల్లో ఉన్న వారిని గుర్తించి, రుణాల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు...విద్యా రుణాలు, వ్యవసాయ పరికరాలు, చిన్న తరహా పరిశ్రమలు, యూనిట్ల స్థాపన, కోల్డ్ స్టోరేజ్, చిన్న తరహా టమోటా, ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్లు, సంఘాల మహిళలకు స్వయం ఉపాధి, తదితర అవసరాలు ఏవైనా కావచ్చు, వాటిని బ్యాంకుల ద్వారా తీర్చేందుకు డి ఆర్ డి ఎ, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ నిర్దేశించారు.. స్థానిక బ్యాంక్ అధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ఆయా శాఖల క్షేత్రస్థాయి అధికారుల సహకారంతో బ్యాంకింగ్ డే సమావేశాలు నిర్వహించి, అవసరాల్లో ఉన్న వారిని గుర్తించి, వారి నుండి దరఖాస్తులను తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. దరఖాస్తులను పరిశీలించి, వాటి కనుగుణంగా ఏ ఏ పథకాల కింద రుణాలు మంజూరు చేయవచ్చో, ఆ మేరకు దరఖాస్తులను బ్యాంకులకు పంపాలని సూచించారు..ఫైనాన్షియల్ లిటరసీ లో భాగంగా స్వయం సహాయక సంఘాల ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తులో ఆర్థిక సాధికారత దిశగా హౌస్ హోల్డ్ బడ్జెటింగ్ చేయించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు..ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాలు, ఋణాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, అవసరమైన వారికి పథకాలు అందేలా సహాయం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యా రుణాలు ఎంతమందికి మంజూరు చేస్తున్నారని కలెక్టర్ బ్యాంకర్లను ప్రశ్నించారు..గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత లేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. ఇలాంటి వారికి బ్యాంకర్లు ఎందుకు సహాయం చేయకూడదు అని కలెక్టర్ బ్యాంకర్లను ప్రశ్నించారు..స్థానిక బ్యాంకు అధికారులు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టాలని, పేదలకు సహాయం చేయాలని,.అవసరం ఉన్న వారికి విద్యా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు బ్యాంకులకు సంబంధించి క్రెడిట్ రేషియో కేవలం 60 శాతం మాత్రమే ఉందని, ఎక్కువ శాతం రుణాలు మంజూరు చేయడం వల్ల క్రెడిట్ రేషియోలో కూడా ˉ పేర్కొన్నారు.. బ్యాంకుల ద్వారా పలు ప్రభుత్వ పథకాల నుండి లభించే సబ్సిడీ, రుణాల మంజూరు పూర్తి వివరాలతో గురించి బుక్లెట్ తయారు చేసి గ్రామాల్లో ఉండే ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్ డి ఎమ్ ను ఆదేశించారు..ఉపాధి కల్పనలో అః ఖీ-ౠఇఎ ముఖ్య పాత్ర పోషించాలికెనరా బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ముఖ్యపాత్ర పోషించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ఏడాది 2000 మందికి వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని సంస్థ అధికారులు తెలిపారు..శిక్షణ తో పాటు వివిధ సంస్థలతో టై అప్ చేసుకుని ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ఆన్లైన్ లో లేదా డి మార్ట్ లాంటి పెద్ద కంపెనీ లతో టై అప్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడిని ఆదేశించారు. పరిశ్రమలు స్థాపనకు ముందుకు వచ్చే యువతకు స్టాండ్ అప్ ఇండియా స్కీమ్ పథకం కింద లబ్దిదారుల గుర్తింపు పూర్తి చేసి త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్ ఆర్ సి కార్డులను త్వరితగతిన జారీ చేసి, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులు,బ్యాంకర్లను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఎల్డిఎం రామచంద్ర రావు, ఆర్బిఐ ఎల్డిఎం నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం ఎం.సుబ్బారెడ్డి, కెనరా బ్యాంకు డిఎం రఘువీర్, ఎస్సీ/ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, ఇంఛార్జి మున్సిపల్ కమీషనర్ రామలింగేశ్వర్, కెడిసిసి బ్యాంకు సిఈఓ విజయశేఖర్, బ్యాంకర్స్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్యం

**డిసిసి నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పరిగెల మురళీకృష్ణ**





విభారే న్యూస్. ఆగస్టు..10..కర్నూల్ ప్రతినిధి.జాతీయ కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడం రాష్ట్రంలో శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు పరిగెల మురళి కృష్ణ గారు అభిప్రాయపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీకి పునాది లాంటి వారని ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా ఫలితం ఉంటుందని. కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని నా మీద నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన అధిష్టానం పెద్దలు శ్రీమతి సోనియా గాంధీ కి శ్రీ రాహుల్ గాంధీ కి శ్రీమతి ప్రియాంక గాంధీ కి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే కి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కి మాణిక్యం ఠాగూర్ కి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లను జూనియర్లను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను అందరిని కలుపుకొని పనిచేస్తానని జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేసి ఉత్సాహవంతులైన పార్టీకి అంకితభావంతో పని చేసే వారికి పదవులు కల్పిస్తామని ఈ నెలలో డిసిసి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని ప్రణాళిక ప్రకారం పార్టీని ముందుకు తీసుకెళ్తామని ప్రజా సమస్యలపై ఏ విధంగా పనిచేయాలి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలని కాంగ్రెస్ పెద్దల సలహాలు సూచనలు తీసుకుంటామని మాజీ ముఖ్యమంత్రులు శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి శ్రీ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లాలో జన్మించడం కర్నూలు జిల్లాకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కర్నూలు జిల్లాలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా షేక్ జిలాని భాష గారు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మురళీకృష్ణ గారు జాతీయ నాయకులైన సి క్యాంప్ సెంటర్ నందలి రాజీవ్ గాంధీ విగ్రహమునకు, కిసాన్ ఘాట్ నందలి కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి సమాధికి, రాజవిహార్ సెంటర్ నందలి శ్రీమతి ఇందిరా గాంధీ గారి విగ్రహమునకు ఐదు రోడ్ల సర్కిల్ నందలి బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహమునకు ఎస్బిఐ సర్కిల్ నందలి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమునకు కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయభాస్కర రెడ్డి గారి విగ్రహమునకు పాత బస్టాండ్ నందలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమునకు పార్టీ కార్యాలయం ముందు గల దామోదరం సంజీవయ్య గారి విగ్రహములకు పూలమాలలు వేసి పార్టీ కార్యాలయంలోనికి ప్రవేశించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు మురళీకృష్ణ గారికి పూల మాలలతో బొకేలతో పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు నియోజకవర్గం కోఆర్డినేటర్లు బి క్రాంతి నాయుడు ఎం కాశీంవలి యు లక్ష్మీనారాయణ దేవిశెట్టి ప్రకాష్, రమేష్ యాదవ్, మురళీ కృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు పీజీ నరసింహులు యాదవ్, ఎస్సీ బజారన్న, కే వెంకటరెడ్డి, సత్యనారాయణ గుప్త, మహేంద్ర నాయుడు దిలీప్ దోకా, చంద్రశేఖర్, పశుపల ప్రతాపరెడ్డి, కే నాయుడు, నాగశేషులు వై మారుతి రావు ఏవి నాయుడు అనంతరత్నం మహమ్మద్ నూర్, ముర్షిద్ పీర్ ఖాద్రి, ఖాజా హుస్సేన్, షేక్ మాలిక్, బి సుబ్రహ్మణ్యం యజస్ అహ్మద్ మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, వెంకట సుజాత ఏ లలిత హైమావతి సాయి భార్గవి కరుణమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190